జర్నలిస్ట్ శశిధర్ మృతిపై న్యాయ విచారణ జరిపించండి

జాయింట్ కలెక్టర్ బాలాజీ కి వినతి పత్రం సమర్పించిన పాత్రికేయులు

విశాలాంధ్ర -తిరుపతి: సీనియర్ జర్నలిస్ట్ బి ఎం శశిధర్ ను గత నెల ఒక కేసు లో పోలీసులు అరెస్ట్ చేసారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరపరిచారు శశిధరకు 15 రోజుల రిమాండ్ విదించడంతో అతన్ని తిరుపతి సభ్ జైలు కు తరలించారు అయితే అప్పటికే పలు దీర్ఘకాలిక వ్యాధులు కలిగి ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించాల్సింది పోయి రిమాండ్‌కు తరలించడంతో శశి ఆరోగ్యం క్షీణించడం మొదలైంది 15 రోజుల తర్వాత రిమాండ్ పొడిగించడంతో చిత్తూరు సబ్ జైలుకు తరలించారు. తీవ్ర ఒత్తిడికి గురైన శశిధర్ ఐదు రోజులు పాటు పూర్తిగా ఆహారం తీసుకోవడం మానేశారు. ఈ విషయాన్ని జైలు అధికారులు పట్టించుకోలేదు దీంతో శశి ఆరోగ్యం మరింతగా క్షిణించి అయన పరిస్థితి విష మించడంతో తిరుపతి సిమ్స్ కు పంపించేశారు.. సకాలంలో వైద్యం అందక ఆలస్యం అవ్వడంతో శశిధర్ శరీరం వైద్యానికి సహకరించడం లేదని సిమ్స్ వైద్యులు తెలిపారు. నవంబర్ 8న శశిధర్ మృతి చెందారు ఈ మొత్తం పరిణామాలపై అయన అరెస్టు నుండి మృతి వరకు జరిగిన సంఘటనలపై న్యాయ విచారణ కోరుతూ పోలీసులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, జైలు అధికారుల పాత్ర పై న్యాయ విచారణ జ్యుడీషియల్ ఎంక్వైరీ కోరుతూ తిరుపతికి చెందిన పలువురు పాత్రికేయులు సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ బికే బాలాజీకి వినతి పత్రం అందించారు. జరిగిన అన్యాయాన్ని ఆయనకు వివరించారు. అన్ని విషయాలు సావధానంగా విన్న జాయింట్ కలెక్టర్ శశి కి జరిగిన అన్యాయం మరెవరికి జరగనియమబోమని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ అందుబాటు లోకి వచ్చిన వెంటనే వారితో సమావేశమై చర్చించి తప్పు చేసిన వారిపై న్యాయవిచారణ జరిపిస్తామని తెలిపారు. మూడు,నాలుగు రోజుల్లో తో కలెక్టర్ మాట్లాడి పాత్రికేయులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జి. శ్రీధర్ ఏబీఎస్ దినేష్ కె.గిరిబాబు వళిగలంగోపి లతోపాటు ప్రెస్ క్లబ్ కార్యదర్శి బాలచంద్ర జర్నలిస్టులు తులసి రామ్ ఓం శేఖర్ మాచర్ల శ్రీనివాస్ వర ప్రసాద్ చెంచయ్య నటరాజ్ గిరిధర్ చరణ్ మూర్తి గురవారెడ్డిలు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు కమ్యూనిటీ వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక బిజెపి నాయకులు పలువురు కోరారు.సోమవారం బిజెపి మాజీ ఎంపిటిసి బండారు మోహన్ బాబు ఆధ్వర్యంలో బిజెపి నేతలు పలువురు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు విద్యాసాగర్ను కలిసి కిడ్నీ రోగుల సమస్యలపై వినతి సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మోహన్ బాబు మాట్లాడుతూ సత్యవేదు నియోజకవర్గంలో కిడ్నీ రోగులు అధికమవుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే కిడ్నీ రోగులకు అవసరమైన డయాలసిస్ కేంద్రం ఇక ప్రభుత్వ ఆసుపత్రిలో లేదన్నారు.నియోజవర్గంలోనే కాక,తడ, సులూరుపేట తదితర ప్రాంతాల్లో కూడా కిడ్నీ రోగులు డయాలసిస్ కోసం దూరపు ప్రాంతానికి పరుగులు తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం లేకపోవడం వల్ల గత రెండు నెలల్లోనే పలువురు కిడ్నీ రోగులు మృతి చెందినట్టు గుర్తు చేశారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిధులతో నిగం ప్లస్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.ఇది తరహాలో స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చొరవ చూపాలని ప్రజా ప్రతినిధులను కోరారు.లేదంటే ప్రభుత్వమే డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కిడ్నీ రోగులను కాపాడాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రాజా, ఉష,లోకనాథం,వి.రాజా,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : రెండో పట్టణ సమీపంలోని అడవయ్య కాలనీ, చవటపాళెం ప్రాంతాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల గురించి వివరించారు. లబ్దిదారులతో ఆయన మాట్లాడి కరపత్రాలు అందించారు. అనంతరం స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశ్యంతోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టారన్నారు. సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ సాయినాథ్, నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు హక్కుల గురించి తెలుసుకోవాలి:సీనియర్ సివిల్ జడ్జి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రతి ఒక్కరు బాలల చట్టం, ప్రాధమిక హక్కుల, ప్రాధమిక విధులు గురించి తెలుసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి తెలియజేశారు. పట్టణంలోని ఆర్పిబిఎస్ జెడ్పి బాయ్స్ స్కూల్ నందు బాలల దినోత్సవం కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు బాలల చట్టం, ప్రాధమిక హక్కుల, ప్రాధమిక విధులు గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా న్యాయవాది ప్రజ్ఞశ్రా, న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్, కోర్ట్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వరి, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ భారతి స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని గోపాల వనం నందుగలవిశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సోమవారం బాలల దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ శోభా అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు డి. శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు డి.శ్రీధర్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు. కరస్పాండెంట్ శోభా మాట్లాడుతూ నెహ్రూ జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం అని ఆమె అన్నారు. అనంతరం తరగతిలో ప్రథమ, ద్వితీయ తృతీయ, స్థానాలలో మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయులు పసల వీరాస్వామి మాట్లాడుతూ బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, నూర్జహాన్, స్వర్ణలత, జ్యోతి మరియు ఇతర ఉపాధ్యాయినీ ఉ పాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

గ్రంథాలయలో పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోండి:ఎంఈవో

విశాలాంధ్ర- సత్యవేదు: ప్రతి ఒక్కరూ గ్రంథాలయ పుస్తకాలను చదివి వారి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సత్యవేదు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక గ్రంథాలయ భవనంలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ రవి, వైఎస్ఆర్సిపి పట్టణ నాయకుడు బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగరాలన్నారు. ఎంఈఓ రవి మాట్లాడుతూ నేటి సాంకేతికతను సద్వినియోగం చేసుకొని డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.అలాగే గ్రంథాలయం పుస్తకాల్లోనే నిక్షిప్తమైన అనేక అంశాలను కంప్యూటీకరణ చేయడానికి ఇప్పటికే శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ప్రసాద్, సత్యవేదు పంచాయతీ సెక్రెటరీ ముని రవికుమార్,వైఎస్ఆర్సిపి నేత మునికిష్టయ్య,పెద్దరెడ్డి వంశి రెడ్డి పలువురు బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

గరికపాటి నరసింహారావు మాయావతికి క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీఎస్పీ అధినేత మాయావతికి ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు క్షమాపణలు చెప్పాలని జైభీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మాయావతి దళిత మహిళ అయినందునే గరికపాటి అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. అయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. క్షమాపణలు చెప్పకపోతే తాము ఉద్యమిస్తామని పులి శ్రీకాంత్ హెచ్చరించారు. మాట్లాడేటప్పుడు ఒకసారి ఆలోచించాల్సిన బాధ్యత ఉండాలని హితవు పలికారు. మహిళల పట్ల గరికపాటి చూపుతున్న గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. తీరు మార్చుకోక పోతే ప్రజలే తగు బుద్ధి చెబుతారన్నారు.

గూడూరులో కుంభవృష్టి

గాంధీనగర్ ఇళ్లలోకి నీరు -నారాయణ కళాశాలపై పిడుగు -ప్రమాదకరంగా మారనున్న పంట -వర్షపునీటిలో పట్టణ రహదారులు -నీటమునిగిన నారు - ఆందోళనలో రైతాంగం -అప్రమత్తమైన అధికారులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో ఆదివారం వేకువజాము నుండి కుంభవృష్టి వర్షం కురుస్తోంది. రోడ్లు జలమయమయ్యాయి. పట్టణ శివారు ప్రాంతమైన గాంధీనగర్ లోని ఇళ్లలో వర్షపు నీరు చేరింది. భారీ వర్షంతోపాటు ఉరుములు, మెరుపులతో పట్టణంలో ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో పిడుగు పడింది. పట్టణానికి ఉత్తర వైపున ఉన్న పంబలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. అలాగే నారు మడులు నీట మునిగాయి. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గూడూరు రెండో పట్టణంలోని గాంధీనగర్ లోని ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చేయడంతో ఆర్డీఓ స్పందించారు. తహశీల్దార్, కమిషనర్ కు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. వెంటనే జేసీబీతో తాత్కాలిక కాలువ ఏర్పాటు చేసి వర్షపునీరు నిలువకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలపై పిడుగు పడింది. దీంతో కళాశాల పై అంతస్థు గోడ పాక్షికంగా దెబ్బతింది. భారీ శబ్దంతో పిడుగుపడడంతో కళాశాలలోని ఫ్యాన్లు, కంప్యూటర్లు పాడయ్యాయి. ఆదివారం కావడంతో విద్యార్థులు, సిబ్బంది లేకపోవడం వలన పెను ప్రమాదమే తప్పింది. అదేవిధంగా భారీ వర్షంతో పంబలేరు పొంగి పొర్లుతోంది. దీంతో గూడూరులోకి రాకపోకలు సాగించే మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గూడూరు మండలంతోపాటు పలు ప్రాంతాలలో వేసిన నారు మడుగులు నీట మునిగాయి. నారు కుళ్లిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ రెడ్డి డివిజన్‌లోని తీర ప్రాంతాల ప్రజలను, అధికారులను అప్రమత్తం చేశారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ వెల్లడించడంతో బాలాయపల్లి, వాకాడు, చిల్లకూరు, గూడూరు మండలాలలో ఆర్డీఓ సుడిగాలి పర్యటన చేశారు. ఆయా ప్రాంతాలలో పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు: కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: పేదల ఉన్నతి కోసం సంక్షేమ పథకాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సత్యవేదు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం అన్నారు మండలంలో గాజుల పెళ్లూరు, నీర్పాకోట గిరిజన కాలనీలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యా నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. రైతు భరోసా ద్వారా సీఎం కిసాన్ పథకం క్రింద మండలంలో రైతులు 5.166 మందికి సుమారు కోట్ల 2, 6 , 64 వేల రూపాయలు రైతులు ఖాతాలోకి చేరిందన్నారు, గిరిజనులతో వారు అవసరాలు తెలుసుకున్నారు, నుతంగా నిర్మించిన సచివాలయం ప్రారంభించారు,బాలల దినోత్సవం పురస్కరించుకుని పిల్లలకి చాక్లెట్లు పంచారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, సింగల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ అజయ్ కుమార్ రెడ్డి, మణి నాయుడు, తులసి యాదవ్ ,బి ఎన్ కండ్రిగ పంచాయతీ ఉప సర్పంచ్ కే ఎం రాజ, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి గురవయ్య, గోపి యాదవ్, నిరంజన్ రెడ్డి, కేతారి హరి ప్రసాద్, ప్రసాద్ పాల్, ఇన్చార్జి ఎంపీడీవో త్రివిక్రమరావు, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయుడు, పోలీసులు తదితరులు నా యుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాల జాప్యంపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జగనన్న ఇళ్లు పేరిట నిర్మితమవుతున్న పేదల ఇళ్లను త్వరగా పూర్తి చేసి, లబ్దిదారులకు అందించాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డిఇ శేషగిరిని సోమవారం కలిసి నియోజకవర్గ జనసేన ఇంఛార్జి మంత్రి వినుత కోటా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు చేపట్టిన జగనన్న ఇళ్లు, పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమం నియోజకవర్గంలో నిర్వహించి జగనన్న కాలనీలు, టిడ్కో గృహాల నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో సోషల్ ఆడిట్ చేసిన అంశాలను డి. ఈకి వివరించామన్నారు. అక్కడ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని, కాంట్రాక్టర్లు చేస్తున్న అవినీతి, పేద ప్రజలు ఇళ్ళ నిర్మాణానికి పడుతున్న ఇబ్బందులు, నిర్మాణ క్వాలిటీ గురించిన విషయాలు వివరించడం జరిగిందన్నారు. నియోజవర్గంలోని 4 మండలాల్లోని గృహ నిర్మాణ పురోగతి అధికారిక లెక్కలను వివరించాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గం మొత్తానికి దాదాపు 12,000 ఇళ్లు నిర్మాణం కొరకు మంజూరు చేస్తే 150 వరకు మాత్రమే ఇళ్లు నిర్మాణం 4 మండలాలలో మరియు శ్రీకాళహస్తి మునిసిపాలిటీలో పూర్తి అయినట్లు, ఊరందూరు సమీపంలోని జగనన్న కాలనీలో 4, 500 ఇళ్లకు 8 ఇళ్లు, రాజీవ్ నగర్ నవరత్నాల గుడి వద్ద ఉన్న కాలనీలో కేవలం 4 ఇళ్లు మాత్రమే పూర్తి అయినట్లు డి. ఈ తెలిపినట్లు చెప్పారు. ముఖ్య మంత్రి జూన్ నాటికి మొదట విడత పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. తప్పకుండా దృష్టికి తీసుకుని వచ్చిన అన్ని అంశాలను పరిశీలించి క్షేత్ర స్థాయిలో జరిగే అవకతవకలకు సరిదిద్దుతామని తెలిపారు. వీలైనంత త్వరలో ప్రత్యేక అధికారులను ప్రతి కాలనీ దగ్గర నియమించి, పర్యవేక్షించి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని డి. ఈ శేషగిరి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, నాయకులు రవి కుమార్ రెడ్డి, మణికంఠ, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండిఅమ్ములు ఇంటిని కాపాడండి

విశాలాంధ్ర - రేణిగుంట : పద్మా నగర్ లో నివసిస్తున్న అమ్ములు ఇంటిని కబ్జాదారుల నుండి కాపాడాలని ఎఐటియుసి మండల సమితి డిమాండు చేసింది. రేణిగుంట మండలం జి.పాలెం పంచాయితీ కార్యాలయం ముందు ఎ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో అమ్ములుకు న్యాయం జరగాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం సెల్వ, పి. అమ్ములు మాట్లాడుతూ పద్మా నగర్ ఫ్లాట్ నెంబర్ 96 లో కాపురం ఉంటున్న పట్టాదారు రేష్మ వద్ద నుండి ప్లాటును కొనుక్కుని అందులో బ్రతుకు జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు 95 నెంబర్ ప్లాట్లో ఉన్నటువంటి కళావతి, కుమార్ ఇరువురు కలిసి 96వ ఫ్లాట్ కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీ స్పందించి మా సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో దశలవారీగా ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సిహెచ్ శివకుమార్, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాణి, ఎ.ఐ.టి.యు.సి. మండల కార్యదర్శి మోహన్ రెడ్డి, అధ్యక్షులు కార్తీక్, పార్టీ సీనియర్ నాయకులు మురళి, సెల్వా, రసూల్, శివగామి, ఉమా, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు : రిజిస్ట్రార్



విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: నేటి బాలలే రేపటి అత్యున్నతమైన భారత దేశ పౌరులుగా ఎదిగే వ్యక్తులు అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండీ హుస్సేన్ పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పాఠశాలలో బాలల దినోత్సవం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే అమితమైన ప్రేమ అన్నారు. అంతే కాకుండా దేశానికి దిశ, దశ నిర్దేశించేది బాలలే అని పేర్కొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షకీనమ్మ, కె.వి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల బంగారు భవిష్యత్తు అందరు కృషి చేయాలి: డిఈఓ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని, వాటితో పాటుగా విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందించడానికి రాచపాళెం గ్రామంలో స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ వారు పలు విద్యా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపాళెం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా మార్చ్,2022, 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 545 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన ఇస్మాయిల్ కు రూ. 6,000/, 543 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన వి.పూజితకు రూ.5000/ 539 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిన సి.వేణు ప్రసాద్ కు రూ.4000/- చొప్పున స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నగదు ప్రోత్సాహకాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. స్వయంకృషి సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలలో క్రీడలు మరియు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలైన వారికి రూ.6000/- ల విలువైన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి, డైట్ సీనియర్ లెక్చరర్ బి. చెంగల్రాజు మాట్లాడుతూ స్వయంకృషి సంస్థ ద్వారా రాజుపాలెం గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా నిత్యాన్నదాన కార్యక్రమం , వృద్ధులకు దుప్పట్లు పంపిణీ నిర్వహిస్తున్నామని, పాఠశాల విద్యార్థులకు అందమైన చేతిరాతపై శిక్షణ, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు, ప్రాథమిక పాఠశాలలో వాలంటీర్ ను నియమించడం, పదవ తరగతి విద్యార్థులకు విజయ సాధన పుస్తకాలను ఉచితంగా అందించడం వంటి పలు కార్యక్రమాల ద్వారా తమ సంస్థ విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారుపాఠశాలప్రధానోపాధ్యాయులు కుమారవేలు మాట్లాడుతూ స్వయంకృషి సంస్థ ద్వారా గ్రామస్తులు, పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు డిఈఓ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుమలరాజు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నయ్య రాజు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సుభాషిణి, స్వయంకృషి సంస్థ కోశాధికారి విజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీకి ఆటో విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారికి సోమవారం నెల్లూరుకు చెందిన విజన్ ఆటో మొబైల్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ పూర్ణచంద్ రూ.3.06 లక్షల విలువైన అపే క్లాసిక్ 435సిసి (డిజిల్) ఆటోను అందజేశారు.శ్రీవారి ఆలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో దాత ఈ మేరకు ఆటో తాళాలను శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో రమేష్‌బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల టీటీడీ ట్రాన్స్‌పోర్టు డిఐ జానకిరామిరెడ్డి పాల్గొన్నారు.

వీరభద్ర స్వామికి ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చిన్న సింగమాలలో వెలసిన వీరభద్రస్వామి స్వామి ఆలయంలో మూడవ కార్తీక సోమవారం పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అంతకు మునుపు స్వామివారికి విశేష అలంకరణ చేశారు. పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల్లో తొట్టంబేడు వైసీపీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవనాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మల పాల్గొన్నారు. భక్తలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు ఘట్టమనేని రవిచంద్ర నాయుడు, చంద్రశేఖర్, నాగయ్య, వీరభద్రయ్య,సతీష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వాయులింగేశ్వరుని సేవలో ప్రతిభా భారతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన వాయులింగేశ్వర స్వామిని సోమవారం శాసనసభ మాజీ స్పీకరు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

పౌర హక్కుల గురించి వివరించిన తాసిల్దార్

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని చెంబేడు గ్రామ నందు ఎస్సీ, ఎస్టీ లకు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. మీ గ్రామంలో సమస్యల గురించి తాసిల్దార్ అడగగా మాకు ఎక్కువగా నీటి సమస్య ఉంది త్రాగ డానికి త్రాగునీరు లేక చాలా కాలంగా ఇబ్బంది పడుతున్నాము అని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది. చెంబేడు నుండి ఎగువ తాగేలికి లింక్ రోడ్డు కావాలని తాసిల్దార్నికోరగా వారు మీ సమస్యలను తీర్చే విధంగా చర్యలు తీసుకుంటానని జయ జయ రావు తెలియజేయడం జరిగింది. పౌర హక్కుల గురించి గ్రామస్తులకు ఎస్ఐ మనోజ్ కుమార్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు,ఆర్ ఐ, వీఆర్వో, సర్పంచ్ ధర్మయ్య,పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

22న స్వర్ణముఖికి హారతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కార్తీకమాసం పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో స్వర్ణముఖినదికి ఈ నెల 22వ తేదీన హారతులు ఇవ్వనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణముఖినదికి హారతులు పురస్కరించుకుని ఆలయ అధికారులు తమకు కేటాయించిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. జలహారతి కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు

రాస్ చే వైభవంగా కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాస్ మహిళా సభ్యుల ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవంను సోమవారం వైభవంగా నిర్వహించారు. రాష్ట్రీయ సేవాసమితి, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట్రత్నం ఆదేశాల మేరకు, ముత్యాలమ్మ గుడి వీధి, శ్రీకాళహస్తి నందు, ఏడు గంగమ్మల గుడిలో రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కార్తీక మహోత్సవ దీపోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని, ఆనవాయితీగా సోమవారం రోజున రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల నడుమ, భక్తి పారవశ్యంతో ఉపవాసం తోటి ప్రతి ఒక్కరూ పిండి దీపాలను, ఆలయంలో వెలిగించి, ప్రత్యేక పూజలతో తమ భక్తిని, ముక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ పూజా అనంతరం ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమములో సభ్యులు, లీడర్లు, క్లస్టర్ లీడర్లు , రాస్ మహిళా వాణి సిబ్బంది పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకు వేదికలు వర్క్‌షాప్స్ -ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను వెలికి తీసేందుకు వర్క్ షాప్స్ వేదికలుగా నిలుస్తాయని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాజారెడ్డి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో కరెంట్ ట్రెండ్స్ ఇన్ బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ సోమవారం వర్సిటీ సెనేట్ హాల్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మాలిక్యులర్ బయాలజీ, బయో కెమిస్ట్రీ అంశాలలో సరైన అవగాహన కలిగించడంలో ఈ వర్క్ షాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బెంగుళూరుకు చెందిన ఆచార్యులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్ఆర్ఎస్ రావు మాట్లాడుతూ జీవులలో ఆర్ఎన్ఏ మార్పులు, క్రొమాటిక్ ప్రాముఖ్యత గురించి వివరించారు. మొక్కలలో చలనాలు, అందులోని ఆసక్తికర ప్రక్రియలు గురించి కూడా వక్తలు వివరించారు. తిరుపతి ఐజర్ డీన్ డాక్టర్ రమేష్ వి. సొంటి మాట్లాడుతూ మొక్కలలో వ్యాధులు వ్యాధి నిరోధకత వంటి పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఓ. యం. డి హుస్సేన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. శ్రీనివాసులురెడ్డి వర్క్ షాప్ కన్వీనర్ ఆచార్య ఎం. బాలాజీ, బయో కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య ఎస్ డి ఎస్ మూర్తి, ఆచార్య సిహెచ్ అప్పారావు, ఆచార్య ఓవిఎస్ రెడ్డి, విశ్రాంత ఆధ్యాపకులు ఆచార్య కె. త్యాగరాజు, డాక్టర్ కె.వి సరితా రెడ్డి, పరిశోధకులు, పిడిఎఫ్ స్కాలర్లు, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

విజ్ఞాన సమాజం గ్రంధాలయాలతోనే సాధ్యం : జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - చిత్తూరు:విజ్ఞాన వంతమైన సమాజం గ్రంధాలయాలతోనే సాధ్యమని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం భారత దేశ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి - బాలల దినోత్సవము సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమంలో చైర్మన్ పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్ పర్సన్ ఎస్ .మధుబాల, గ్రంథాలయ సెక్రటరీ శివప్రసాద్‌లు పాల్గొన్నారు. ఛైర్మన్ గ్రంథాలయము నందు జవహర్ లాల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠకులతో మాట్లాడి గ్రంథాలయ వారోత్సవాల ఆవశ్యకత గురించి తెలిపారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గ్రంథాలయల వారోత్సవాల ప్రాముఖ్యత తెలిపే విధంగా వారోత్సవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రంథాలయంలో విద్యార్థులు పాఠకులు ధరావత్తు సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. 20న వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఉంటుందని పాఠకులకు తెలిపారు.

అంతర్ కళాశాల టోర్నమెంట్‌లో ఎంవిఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర- పలమనేరు : ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలలకు జరిగిన అంతర్ కళాశాల కరాటే ఛాంపియన్షిప్ లో ఎం.వి.ఆర్ కళాశాలకు చెందిన వంశీకృష్ణ అనే విద్యార్థి 50 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ కట్టా విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి తదుపరి జాతీయ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యాడు.పలమనేరు లాంటి చిన్న మున్సిపాలిటీ నుంచి జాతీయ స్థాయి యూనివర్సిటీ క్రీడలకు ఎంపికయ్యే విధంగా వంశీకృష్ణ తయారవడంపై యూనివర్సిటీ అధికారులు మెచ్చుకున్నారు.అంతటి ఘనవిజయం సాధించిన వంశీకృష్ణను కళాశాల యాజమాన్యం ఎం.వి.ఆర్ కిషోర్, ప్రమోద్‌లు ఆ విద్యార్థినిని అభినందించారు.

టీవీ5 మూర్తిని సిఐడి పోలీసులు వేధించడం తగదు:టీఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర - పుంగనూరు: టీవీ5 జర్నలిస్ట్ మూర్తిపై సిఐడి పోలీసులుఅక్రమ కేసులు నమోదు చేసి వేధించడం తగదని రాజంపేట పార్లమెంటు టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు ఆయన సోమవారం రోజున రాష్ట్ర రాజధాని అమరావతిలో మంగళగిరిలో ఉన్న సిఐడి ఆఫీస్ ఎదుట టిఎన్ఎస్ఎఫ్ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీవీ 5 మూర్తినీ సిఐడి పోలీసులు వేధించడం ఇది ముమ్మాటికి జర్నలిస్టుపై ప్రభుత్వ దాడిగా భావించాలని ప్రజల పక్షాన నిలుస్తున్న జర్నలిస్టులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత కేసులు నమోదు చేసి భయపెట్టాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. ప్రజల పక్షాన పనిచేసే జర్నలిస్టులపై సిఐడి పోలీసులు అక్రమ కేసులు పెడితే ప్రజలపై పెట్టినట్లు ప్రజలు భావించి రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత జనరల్ కార్యదర్శి అయుక్మన్ టిడిపి నాయకులు ఎస్ బాబా జాన్ మహబూబ్ ఖాన్ శ్రీరాములు ఆదినారాయణ పాల్గొన్నారు.

మెడిసిన్ లో సీటు సాధించిన గ్రామీణ విద్యార్థిని జోష్ణ ప్రియ

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మెడిసిన్ ఫలితాలలో, (ఎంబిబిఎస్) గ్రామీణ ప్రాంతానికి చెందిన వై రాధాకృష్ణ యాదవ్, లోకేశ్వరి ఏకైక కుమార్తె జోష్ణ ప్రియ మెడిసిన్ లో ఫ్రీ సీట్ సాధించడం పట్ల కార్వేటి నగరం మండలం డిఎం పురం పంచాయతీ ఎన్ ఎన్ కండిగ గ్రామానికి చెందిన గ్రామస్తులు సంతోషం వ్యక్తపరిచారు. జోష్ణ ప్రియా విజయవాడలోనే శ్రీ చైతన్య జూనియర్ కళాశాల గోసాల లో చదివి సీటు సాధించడం జరిగిందని పేర్కొన్నారు. ఆ విద్యార్థికి రాష్ట్ర స్థాయి ర్యాంకు 3698 రావడంతో ఫ్రీసీట్ చిత్తూరులోనే అపోలో మెడికల్ కళాశాలలో సీట్ వచ్చిందన్నారు. రోజు అధ్యాపకులు చెప్పినట్లు ప్రణాళిక బద్ధంగా చదవడం వల్ల సీట్ రావడం జరిగింది అన్నారు. ఇందుకు కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారం కృషి ఎంతో ఉందన్నారు. తాను డాక్టర్ అయి గ్రామీణ ప్రజలకు వైద్యం చేయాలనేదే ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. తనకు సహకరించిన కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరమని వైసిపి నాయకులు జి. రూకేష్ అన్నారు. పులిచెర్ల మండలం దీన్నే పాటి వారి పల్లె ఎంపీపీ స్కూల్లో సోమవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టమని, పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి సురేంద్రబాబు, జి చంగయ్య, దొరస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రోన్‌సర్వేతో రైతుల భూ సమగ్ర వివరాలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: డ్రోన్ సర్వే తో రైతుల భూ వివరాలు సమగ్రంగా ఉంటాయని సర్పంచ్ మధు, వాసుదేవ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం మంగళంపేటలో సోమవారం డ్రోన్ సర్వేను సర్పంచ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డ్రోన్ సర్వే కి రైతులు సహకరించాలని అన్నారు. భూముల రీ సర్వే ద్వారా భూ రికార్డులు భద్రంగా నమోదవుతాయని రైతులకు ఈ డ్రోన్ సర్వే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్, కార్యదర్శి శివ శంకర్ రెడ్డి, సర్వేయర్ ఆమానుల్లా, వైసిపి నాయకులు మునిరాజా నాగభూషణం, ప్రసాద్ , శీను రెడ్డి బషీర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాపుల మద్దతు జనసేనకే

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని కాపుల మద్దతు జనసేనకేనని ఆపార్టీ నాయకులు, మండల మాజీ బలిజసంఘం అధ్యక్షుడు శాంతమూర్తి పేర్కొన్నారు. కొంతమంది వైకాపా నాయకులు బలిజ కులస్థులు మొత్తం వైస్సార్ కాంగ్రెస్ వైపునే ఉన్నారని చెప్పటాన్ని ఖండించారు. సోమవారం బంగారు పాళ్యంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా నాయకులు కాపు ,బలిజలు మొత్తం వైకాపాకే మద్దతు తెలుపుతున్నట్లు భ్రమల్లో ఉన్నారని ఎద్దేవా చేసారు. గ్రామాల్లో పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ని జనసేనకు మద్దతు పెరుగుతుండతాన్ని చూసి ఓర్వలేక పైవిధంగా ప్రకటనలు చేస్తూ కాలం వెళ్ళాదీస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్నిచెప్పినా కాపులు అధికభాగం జనసేనకు తమ మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడి చంద్రయ్య, నాయకులు మునిరత్నం, వెంకటేష్, సుధాకర్, శివరాజు,పురుషోత్తం, నారాయణ స్వామి, వెంకటపతి, బాలు,శివకుమార్, నెహ్రూ రాయల్, గంటా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వానికి గుర్తింపు వచ్చేలా చూడాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్సీ) ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్నిరకాలైన వ్యాధులకు చికిత్స అందించడానికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి 50 పడకల ఆస్పత్రిని తీసుకురావడం జరిగిందన్నారు. రోగులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, అదే విధంగా అన్ని రకాల వ్యాక్సిన్లు కూడా అందుబాటులో ఉండాలని చెప్పారు. అలాగే ప్రతి రోజు విధులు నిర్వహించే వైద్యాధికారుల పేర్లు, వారు ఏ వ్యాధికి చికిత్స అందిస్తారో వివరాలను డ్యాష్ బోర్డులో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన మురళీ,కోఆప్షన్ మెంబర్ పట్న ప్రభాకర్ రెడ్డి,వైద్యాధికారులు మురళీకృష్ణ, గోపినాథ్ పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల దురాక్రమణ పై ప్రత్యేక దృష్టి సారించండి:డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర -వెదురుకుప్పం: ప్రభుత్వ భూముల దురాక్రమణ పై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు.సోమవారం దిగువ పల్లాలు పంచాయతీలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ క్రమంలో వైయస్సార్ ఎస్ టి కాలనీ, ఎగువపల్లాలు, దాసరి కాలనీ, ఎర్రమరెడ్డిఇండ్లు, గ్రామాల్లో గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో భూముల సమస్యలపై వినతులు వెల్లువెత్తాయి. దీంతో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు దురాక్రమణకు గురవుతున్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు రెవెన్యూ అధికారులు సర్వే చేయించి బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించాలని చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు .అనంతరం భోజన విరామ సమయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై మండిపడ్డారు .అతనికి రాజకీయ నాయకుడిగా తాను ఇప్పుడు గుర్తించలేదన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన న్యాయం చేయాలంటే గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అవినీతిపై పోరాడాలి తప్ప జతకట్టి అవినీతిని ప్రోత్సహించడం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రావు ,తాసిల్దార్ పుల్లారెడ్డి, ఏపీవో ఇందు, ఏపీఎం కవిత,పంచాయతీ రాజ్ ఏ ఈ మురళి ,ఎంపీపీ నాగరాణి, సర్పంచ్ భారతి, హేమ సుందర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి,లోకనాథ్ రెడ్డి, పద్మనాభరెడ్డి,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చట్టాల పట్ల అవగాహన అవసరం : సీనియర్ సివిల్ జడ్జి

విశాలాంధ్ర - చిత్తూరు: వ్యవసాయ రంగంలో అనేకమైన మార్పులు వచ్చాయని వాటిని ఉపయోగించు కోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ఆవరణలో వ్యవసాయ, అనుబంధ శాఖలు పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ శాఖలు ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్రావుతో కలిసి పరిశీలించిన అనంతరం వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం నందు రైతులు, రైతు కూలీలకు చట్టాల గురించి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఇజ్రాయిల్ టెక్నాలజీని ఉపయోగించుకోవడ వల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధ్యమన్నారు. ప్రభుత్వము అందించే అనేక సంక్షేమ పథకాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలన్నారు, జిల్లాలో పుంగనూరు ఆవులకు ఒక ప్రతిష్ట ఉందని, ప్రతి రైతు ఇంట పుంగనూరు ఆవులు వుండే విదంగా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ జెడికి సూచించారు. రైతులకు సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికారి దృష్టికి తీసుకురావాలని రైతులకు ఉచితంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ న్యాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు వేసిన పంటలకు ఈక్రాప్ చేపించుకోవాలన్నారు. ఈ క్రోప్ చేయించుకోవడం పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. వ్యవసాయ శాఖ జెడి వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో రోజుకు 10 లక్షల నుండి 20 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని, వ్యవసాయంతో పాటు పశుసంపద పైన కూడా రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖఅదికారులు, రైతులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి బాలలే కీలకం

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: దేశాభివృద్ధికి బాలలే కీలకమని హెచ్ఎం పోకల తాతయ్య అన్నారు.పులిచెర్ల మండలం కల్లూరుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. గత వారం గా జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు వివిధ రకాలైన అంశాలలో ఆటల పోటీలను తరగతి వారీగా నిర్వహించారు. మంచి ప్రతిభ కనబరిచిన మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన 150 మంది విద్యార్థులకుప్రశంసాపత్రంతో పాటు బహుమతులు ముత్తూట్ ఫైనాన్స్ పాకాల, కల్లూరు బ్రాంచ్ మేనేజర్లు వినయ్ కుమార్, ఫరీధా సహకారం తో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మహ్మద్ రఫీ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా అంతర్జాతీయ ఐక్యత, ప్రపంచం పట్ల మంచి అవగాహన, సమాజం లో పిల్లల సంక్షేమానికి కృషి చేస్తున్న వ్యక్తుల పట్ల గౌరవ భావాన్ని కలిగి, దేశ సమగ్రతకు తోడ్పడి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కేదారేశ్వర వ్రతం

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: మండలం దేవళంపేటలో వెలసిన శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కేదారేశ్వర వ్రతం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

టిడిపి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

విశాలాంధ్ర -పాలసముద్రం: మండలంలోని బలిజ కండిగ హైస్కూల్లో టిడిపి ఆధ్వర్యంలో సోమవారం నాడు పిల్లల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు దీన్ని పురస్కరించుకొని పిల్లలతో ఆట పోటీలు నృత్యాలు నిర్వహించారు ఈ పోటీల్లో ప్రతిభను ఘనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు ప్రధానోపాధ్యాయులు మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మధు మేహ వ్యాధి పట్ల అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి హేమచంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు పి. సావిత్రి సోమవారం మధుమేహంపై అవగాహన కల్పించారు. అధిక దాహము, అధిక ఆకలి తరచూ మూత్ర విసర్జన,బరువు తగ్గుట గాయం త్వరగా తగ్గకపోవడం అలసట మొదలగు లక్షణములు ఉన్నయెడల రక్త పరీక్ష చేసుకొని నిర్ధారించుకోవలెనని తెలిపారు. ఆహార నియమాలు పాటించడం క్రమం తప్పని వ్యాయామం నడక మానసిక ఒత్తిడిని అధిగమించుటకు ధ్యానం చేయడం మరియు ఆహారంలో చక్కెర అధిక కొవ్వు కలిగిన ఆహారం వేపుళ్ళు మధుమేహం ఉన్నవారు తగ్గించాలన్నారు. ఉన్నచో రక్త పరీక్షలు చేసుకుని నిర్ధారణ చేసుకొని సరైన చికిత్స తీసుకోవడం వలన దుష్పరిణామములను నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జిలాని, గోపి సిబ్బంది పాల్గొన్నారు.

రేపు డిసెంబర్ నెల వర్చువల్ సేవా టికెట్ల కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుమల : భక్తుల సౌకర్యార్థం డిసెంబర్ నెలకు సంబంధించి వర్చువల్ సేవ దర్శన టికెట్ల కోటాను టీటీడీ నవంబర్ 16న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఇందులో తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకార సేవలకు సంబంధించిన వర్చువల్ సేవ మరియు సంబంధిత దర్శన టికెట్లు ఉన్నాయి. భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆన్ లైన్ లో బుక్ చేసుకోవాల్సిందిగా టిటిడి కోరడమైనది.

ధైర్యం ఉంటే అవినీతి ఆరోపణలను నిరూపించండి:టిడిపి

విశాలాంధ్ర-పాలసముద్రం: మీకు దమ్ము ధైర్యం ఉంటే మా మీద ఆరోపణలు చేయడం కాదు దానిని నిరూపించండని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు అన్నారు సోమవారం నాడు విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రెస్ మీట్‌లు పెట్టి బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అవి ప్రజలు నమ్మే పరిస్థితులు లేదన్నారు. మీకు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి బెంగళూరులో ఏం చేస్తున్నారు అన్నది ప్రజలందరికీ తెలుసు అన్నారు. అదేవిధంగా మరొక నాయకుడు మా రీసెట్ లో లిక్కర్ అమ్ముతున్నామని అనడం చాలా విడ్డూరంగా ఉందని కొన్ని సంవత్సరాల క్రితం ఐదు వైన్ షాపులు బార్లు మెయింటెనెన్స్ చేసి ఎంత సంపాదించుకొన్నారు అన్నది ఈ ప్రజలందరికీ తెలుసన్నారు. మీరు నిజాయితీపరులైతే ఐదు సంవత్సరాల బ్యాంక్ లావాదేవీలను బయట పెట్టాలని అన్నారు. మేము ఈరోజు కూడా మా 10 సంవత్సరాల బ్యాంక్ లావాదేవులను ప్రజల ముందు ఉంచుతామన్నారు .అప్పుడు ఎవరు అవినీతిపరులు అనేది ప్రజలే నిర్ణయిస్తారన్నారు. మీ ప్రభుత్వానికి కాలం చెల్లిపోయింది అని మీరు ఎన్ని నీచ రాజకీయాలు చేసిన రాబోయేది చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని దీనిని ఎవరు అడ్డుకోలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపు గుండె జబ్బులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - రామకుప్పం: మండల కేంద్రంలో ని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ ప్రాంగణంలో కర్నాటక రాష్ట్రం కోలారు జాలప్ప మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నారాయణ హృదయాలయ ఆసుపత్రి మరియు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ కమిటీ వారి సంయుక్త ఆధ్యర్యం లో బుధవారం ఉచితంగా గుండె జబ్బులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తో అనుభవలైన వైద్యుల చే గుండె జబ్బుల తో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ధర్మకర్త సీతాపతి ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరానికి వచ్చే రోగులు తమ ఆధార్ కార్డు తో పాటు వెంట ఒక సహాయ కుడిని తీసుకుని రావాలని వారు సూచించారు

వరి పంట నేలమట్టం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండలం లోని గంగినాయన పల్లి రెవెన్యూ పరిధిలోని రైతు టీ మునెమ్మ సుబ్రహ్మణ్యం సుమారు రెండున్నర ఎకరాలో వరి పంట చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చేతి కి అందాల్సిన పంట నేలమట్టం కావడంతో సుమారు రెండున్నర లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి రైతుకు జరిగిన నష్టాన్ని పొలం వద్దకు వచ్చి పరిశీలించి ప్రభుత్వం వారు నష్టపరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే పట్టణ వాసులకు మాహా భాగ్యం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే మునిసిపల్ ప్రజలకు మహాభాగ్యమని కిలివేటి సంజీవయ్య అన్నారు,తారకేశ్వర టెక్స్టైల్ పార్క్ ప్రైవేటు లిమిటెడ్ వారు సోమవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యణమండపం లో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికులకు రైన్ కోర్టుల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు, ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పారిశుధ్య కార్మికులు పనిచేయాలంటే రైన్ కోర్టులు అవసరమని, వాళ్ళు ఆరోగ్యాంగా పనిచేస్తేనే పట్టణ ప్రజలు ఆరోగ్యాంగా జీవించవచ్చని అన్నారు, పారిశుధ్య కార్మికులకు చేతులు మీదుగా రైన్ కోర్టులు పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో చెంగాళమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి,పట్టణ వైసీపీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి,మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి,కమిషనర్ నరేంద్ర కుమార్,తారకేశ్వర టెక్స్టైల్స్ ప్రతినిధులు శ్రీనివాసన్,వెంకన్న ,కౌన్సిలర్లు మిజురు రామకృష్ణ రెడ్డి,కొండూరు జనార్దన్,మహేష్ ,పొన్న ప్రసాద్ ,మునుస్వామి,కో అప్షన్ సభ్యులు కాళహస్తి బాబురావు ,వైసీపీ నేతలు ఫయాజ్,తుపాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు నిలయాలు

- సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్

విశాలాంధ్ర-చౌడేపల్లి : గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు నిలయాలని సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ పేర్కొన్నారు.జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఆదేశాల మేరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం చౌడేపల్లె శాఖ గ్రంథాలయం నందు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు మనకు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తాయన్నారు.ఖాళీ సమయం దొరికినప్పుడు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు.ఇక్కడ వేలాది పుస్తకాలు అందుబాటులో ఉంటాయని,వీటిని చదవడం ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు.ఈ గ్రంథాలయ వారోత్సవాలను విద్యార్థులు,ప్రజలు,పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు నంద,రాశయ్య శెట్టి,కృష్ణారెడ్డి,తెలుగు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు దేవాదానం, సీనియర్ ఉపాధ్యాయులు హరి మరియు ప్రజలు,పాఠకులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర -పలమనేరు :స్థానిక గ్రంథాలయంలో సోమవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించామని గ్రంథాలయ అధికారి హేమ కుమార్ తెలిపారు.నేటి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం గ్రంథాలధికారి హేమ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులకు పాఠకులకు పురప్రజలకు దగ్గర తీసుకుపోవడమే ఈ గ్రంథాలయ వారోత్సవాలు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విజయ, కలయివాని పురప్రజలు పాల్గొన్నారు

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర- గంగవరం: మండలంలోని అన్ని పాఠశాలల్లో బాలల దినోత్సవం గణంగా నిర్వహించారు. నెహ్రూ గారి పుట్టినరోజు సందర్భంగా నవంబరు14ను దేశ ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు. పాఠశాలల్లో విద్యార్థుల కు ఆటలపోటీలు నిర్వహించారు. అనంతరంవిద్యార్థులకుబహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులసీనాథం నాయుడు, ఏసురత్నం, మురళి, రాజన్న పాల్గొన్నారు.

ఘనంగా 55వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం :జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీమతి నైనారు మధుబాల గారి ఆదేశాల మేరకు శాఖా గ్రంథాలయం కార్వేటి నగరంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు.జాతీయ పతాక ఆవిష్కరణ తో ప్రారంభించి(చిల్డ్రన్స్ డే)పిల్లల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు పెట్టడం జరిగింది అన్నారు. ఇందులో భాగంగా జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం. ఉమామహేశ్వరి ప్రథమ బహుమతి,వి. రితిక ద్వితీయ బహుమతి, పి. భవితశ్రీ తృతీయ బహుమతులు గెలుపొందారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను వారోత్సవాల ఆఖరి రోజు ముగింపు సభలో ఇవ్వబడం జరిగిందిని గ్రంథాలయ చైర్మన్ మధుబాల గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శంకర బాబు,రమ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - వి.కోట: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. సోమవారం పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజున పురస్కరించుకుని నిర్వహించే బాలల దినోత్సవాన్ని సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగరేసారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యుగంధర్, తెలుగు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వచ్చే అలవాటు చేసుకోవాలి అన్నారు, పి. డి. సాలమ్మ విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది మొహమ్మద్ వహబ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర -కార్వేటినగరం: నిశ్శంకదుర్గం లెక్కదాఖలాల్లో ఉన్న ప్రభుత్వ భూముని అర్హులైన వారికి పట్టాలు పంపిణీ చేసి దళితులకు న్యాయం చేయాలని గోపిశెట్టిపల్లి దళితులు కోరారు. సోమవారం తహసీల్దార్ అమర్నాథ్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు తమ ఆధీనంలో ఉంటున్న ప్రభుత్వ భూమిపై హక్కులు కల్పించాలని కోరారు. కొత్తఇండులకు అగ్రకులాలవారు తమ ఆధీనంలో ఉంటున్న భూములను సాగు చేయకూడదని, ఆ భూములు మాకే కావాలని దాడులకు దిగుతున్నారని చెప్పారు. దళితులుగా మా ఆధీనంలో ఉంటున్న భూములపై విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని తహసిల్దార్కు వినతి ద్వారా తెలియ జేశారు. దీంతో స్పందించిన తహసీల్దార్ ప్రభుత్వ భూములను పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

కల్లూరులో ప్రపంచం మధు మేహం దినోత్సవం

విశాలాంధ్ర పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ మధుమేహం దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి జానకి రావు మాట్లాడుతూ మధుమేహ వ్యాధి నివారణకు ఆహార నియమాలు పాటించాలని, వ్యాయామంతో కూడిన జీవితం ఉండాలన్నారు. మధుమేహం వ్యాధి లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు చికిత్సలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-I AT BANGALORE
Jeevan Mangal Building, 1st Floor, Residency Road, Bangalore-25.

Original Application No. 703/2020

BETWEEN : CANARA BANK, Dibburahalli Branch ...APPLICANT
AND
SMT. BOODHILI VEDANTHAMMA & ANOTHER ...DEFENDANTS

SUMMONS ISSUED UNDER RULE 23 (viii) OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES 1993

To,
1. Smt. BOODHILI VEDANTHAMMA
W/o. Late B. Narayana Reddy
2. Sri. BOODHILI MADHU
S/o. Late B. Narayana Reddy
Both presently residing at
Avulareddy Palli Village
Mallela Grama Panchayath,
PTM (Pedda Thippa Samudram) Mandal,
Chittur District- 517370, Andra Pradesh.

WHEREAS the applicant has instituted an application U/s 19 of the Recovery of Debts and Bankruptcy Act, 1993 against the Defendant(s) you for recovery of a sum of **Rs. 36,45,690/- (Rupees Thirty Six Lakhs Forty Five Thousand Six Hundred and Ninety only)** together with current and future interest and other reliefs.

The above mentioned Defendant(S) is/are therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his/their defence to show cause within 30 days from the date of publication or on **12th Day of December 2022 at 10.30 a.m. (forenoon)** as to why reliefs prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 8th day of June 2022.

Sd/- Registrar,
DEBTS RECOVERY TRIBUNAL-I
Bangalore

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

మరో రెండు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు:కలెక్టర్

బంగాళాఖాతం సముద్రం లోకి మత్స్యకారులు వెళ్ల రాదు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ : 0877-2236004

విశాలాంధ్ర - తిరుపతి : స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేటింగ్ సెంటర్ నుండి వచ్చిన సందేశం ప్రకారం ఈనెల 11 నుండి 12 వరకు రుతు పవనాల ప్రభావం తీవ్రంగా ఉండబోతున్నందున బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనీ కోస్తా తీర ప్రాంతాల ప్రజలు మరియు రాయలసీమ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళ రాదని తిరుపతి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ : 0877-2236004 ఏర్పాటు చేసి 24 గంటలు పని చేసే విధంగా సిబ్బందికి డ్యూటీ లు వేశామని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని లైన్ డిపార్ట్మెంట్లు జిల్లాలోని తీర ప్రాంత మండలాలు తడ, సూళ్లూరు పేట, వాకాడు, కోట, చిల్లకూరు మండలాల్లో ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధికారులు అందరు అందుబాటులో ఉండాలని అన్నారు. మానవ మరియు పశు ప్రాణ నష్టం ఇతర నష్టాలను నివారించడానికి పోలీస్, రవాణా, టెలికమ్యూనికేషన్స్, పవర్, వైద్య, డ్రింకింగ్ వాటర్, ఫైర్ శాఖ మొదలైన అత్యవసర సేవల అధికారులు ఎలాంటి సంఘటననైనా ఎదుర్కోవడానికి పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని 24గంటలు పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూంలు మండలాల్లో ఏర్పాటు చేసుకుని విధులు సిబ్బందికి కేటాయించి పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ దారిలో నడిచే దెలా..?

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు వెళ్లే దారి ఇదీ. ఈ కళాశాల ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ సరైన దారి ఏర్పాటు చేయలేదు. వందలాది మంది విద్యార్థులు ఇదే దారిలో వెళ్లాలి. ఇక వర్షాకాలం వస్తే ఈ దారి మొత్తం బురదమయం అవుతుంది. అడుగు తీసి అడుగు పెట్టాలంటే ఎంతో కష్టం. ఈ సమస్య కళాశాల వారికి తెలిసినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఉన్నతాధికారులైనా స్పందించి ఈ దారి బాగు చేయాల్సి ఉంది.

స్పందన ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం:ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లా పోలీస్ కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా యస్.పి కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి సుమారు "65" మంది వారి సమస్యలను స్పందన ద్వారా ఎస్పి గారికి విన్నవించుకున్నారు. ఎస్పీ ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి కేసు విషయాలు తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబం కలహాలు, ఆర్థిక నేరాలు, ఆస్తి తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో పిర్యాదులు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు లన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని ఈరోజు ఎస్పీ కార్యాలయానికి రానివారు వారికి సంబంధిత పోలీస్ స్టేషన్లను కూడా ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు.

ట్రాఫిక్ ఈ చలానాను రద్దు చేయాలి

- ఎఐటియూసి జిల్లా కార్యదర్శి కె.రాధకృష్ణ

విశాలాంధ్ర - తిరుపతి : ఆటో డ్రైవర్లను నిలువు దోపిడీ చేస్తున్నా ఈ చెలనా విధానాన్ని రద్దు చేయాలని ఎఐటియూసి జిల్లా కార్యదర్శి కె. రాధ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారము ఉదయం 10 గంటలకు గోవిందరాజు స్వామీ గుడి, మాడ వీది దగ్గర ఆటో స్టాండ్ నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె. రాధకృష్ణ పాల్గొన్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలొ 20 వేల మందికి పైగా ఆటో డ్రైవర్ల జీవనం సాగిస్తున్నారని అన్నారు. వీరందరికి కావలసిన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నగరంలొ డ్రైవర్లు అపిఉన్న ఆటోలకు ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు తీసి ఈ చాలన రూపంలో డబ్బులు దండుకుంటున్నారని ఆరోపణ చేశారు. ఒకపక్క ప్రభుత్వమేమో బారులకు లైసెన్సులు ఇచ్చి అందరినీ తాగమని ప్రోత్సహించి, అదే భారుల తాగి బయటకు వచ్చిన వారి నుండి చలానా రూపంలో డబ్బులు వసూలు చేయమని మాత్రమే అధికారులకు ఆదేశాలించడం ఎంత దుర్మార్గమో ప్రతి ఒక్కరు ఆలోచించాలని అన్నారు. ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆటో, ట్యాక్సీ, ట్రాన్స్ పోర్ట్ రగంపై ఎ మాత్రం చిత్తశుద్ధి ఉన్న పెట్రోల్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి యన్.డి.రవి ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.శివ, జిల్లా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,సర్దార్ శివ , నాగరాణి, టాక్సీ యూనియన్ ఏపీ.బాల, రైల్వే బాల, మహీంద్రా, బాబు, వెంకటేష్ , శ్రీను, సరిత, పార్వతి, స్టాండ్ గౌరవాధ్యక్షులు మస్తాన్, వెంకటేష్ , డ్రైవర్లు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్‌ను విడుదల చేయాలి

ఫార్మాడీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలి

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రవ్యాప్తంగా ఫార్మ డీ చదువుతున్న విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి శశి కుమార్, జిల్లా అధ్యక్షులు ఉదయ్ మాట్లాడుతూ వ్యాప్తంగా 2018 సంవత్సరంలో ఫార్మడీ లో కౌన్సిలింగ్ ద్వారా కన్వీనర్ కోట ఫ్రీ సీట్ ద్వర అనేక మంది విద్యార్థులు కాలేజీలో జాయిన్ అవ్వడం జరిగింది. అప్పటి గవర్నమెంటు ఫార్మడి విద్యార్థులకు పూర్తిగా ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తున్నాను తెలియజేసింది. కానీ నేడు ఉన్న ప్రభుత్వాలు పాత ఫీజు బకాయిలను విడుదల చేయకుండా, అలానే ప్రస్తుతం చదువుతున్న కోర్సులు కూడా ఫీజులు విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర అన్యాయం చేస్తుంది అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫార్మ డీ విద్యార్థులకు రియంబర్స్మెంట్స్ ను విడుదల చేయాలని కోరుతున్నాం. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి స్పందనలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు వినయ్, తేజ, సురేష్, జిల్లా వ్యాప్తంగా ఫార్మా డి చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఏర్పేడు: రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ఏర్పేడు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య సూచించారు. ఏర్పేడు లోని జిల్లా గ్రంథాలయ సంస్థ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయము ఏర్పేడు శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో శివయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ జయంతి కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి శివయ్య ,శివ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. శివయ్య మాట్లాడుతూ 20వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శివ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్ . ప్రసన్న పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే అనేక దినపత్రికలు, వార పత్రికలు, మాసపత్రికలు, ఇతర గ్రంథాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ లైబ్రరీయన్ ముని రాజమ్మ మాట్లాడుతూ పాఠకుల కొరకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, మ్యాగజైన్లు, దినపత్రికలు అన్నీ కూడా గ్రంథాలయం ద్వారా పాఠకులకు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మునిరాజమ్మ కోరారు.

విశ్వం స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక తిరుపతి లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు ఈ రోజు బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్,వివిధ ఆటపోటీలు నిర్వహించి విజేతలకు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వ నాథ్ రెడ్డి బహుమతుల ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు బాలలపై ఆధారపడి ఉందని,ప్రతి విద్యార్థి నెహ్రూ లాంటి నాయకులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎన్.తులసి విశ్వనాథ్,అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి ఉపాధ్యాయులు మరియు తలిదండ్రులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆశా కార్యకర్తలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ... మంగళవారం నుంచి డిసెంబరు 5వ తేదీ వరకు మండల వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు డాక్టర్ పద్మజ పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి కుష్టు నిర్ధారణ సర్వే చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రతి యేటా రెండు పర్యాయాలు జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి నిర్ధారణకై స్వీయ పరీక్షలు చేయిస్తూ సర్వే చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజరు కామరాజు, భారతి, సంపూర్ణ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చల్లకాలువ, పంబలేరు వాగులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. పట్టణ సమీపంలోని చల్ల కాలువ వద్ద వరద నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే వరప్రసాద్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ, కమిషనర్ సాయినాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చల్లకాలువ సమీపంలోని నివాసాల్లోకి నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా పట్టణంలో నుంచి వచ్చే కాలువలను వెంటనే శుభ్రం చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాలువలు శుభ్రం చేయడంతో వరద నీరు బయటికి వెళ్ళిపోతుందన్నారు. నివాసాల్లోకి నీరు రాకుండా ఉంటుందని వెల్లడించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ ప్రజలు కాలువల్లో చెత్త వేయడం వల్ల నీటి పారుదలలేక వర్షాలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరుతుందన్నారు. గత రెండు రోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండడంతో ముందుజాగ్రత్తగా కాలువల్లోని పూడికతీయిస్తున్నట్లు తెలిపారు. త్వరలో బయో ప్లాంట్ ఏర్పాటు చేసి పాత డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను శుభ్రంచేసి ఆ ప్రాంతంలో నాన్ వెజ్ మార్కెట్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

దుకాణాలకు తాళాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పురపాలక సంఘానికి చెందిన గదుల్లో వ్యాపారాలు నిర్వహిస్తూ అద్దె చెల్లించన వారి దుకాణాలకు సోమవారం అధికారులు తాళాలు వేశారు. కమిషనరు బాలాజీనాయక్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారి పీఎంవీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తాళాలు వేశారు. ఈ సందర్భంగా కమిషనరు బాలాజీ నాయక్ మాట్లాడుతూ దుకాణదారులు అధిక మొత్తంలో బకాయి ఉన్నారని నోటీసులు పంపినా స్పందించక పోవ డంతో తాళాలు వేయాల్సి వచ్చిందన్నారు. బకాయి ఉన్న వారు వెంటనే చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్లు బి. బాలచంద్రయ్య, పి. రవికాంత్, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ చేసిన ఆశ

విశాలాంధ్ర - రేణిగుంట : జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రేణిగుంట మండలం వెదల్లచెరువు ఎస్టీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఆశ సంస్థవారు ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు జులియన్ రాజు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, అంగనవాడి టీచర్ గంగమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి: తాసిల్దార్

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండల ఆఫీసులోని తాసిల్దార్ జయ జయ రావు వీఆర్వోలు అందరిని పిలిచి ప్రతి గ్రామంలో వీఆర్వోలు తిరిగి ఏ గ్రామంలో అయినా సమస్య ఉంటే వెంటనే దాని పరిష్కారం చాలని వీఆర్వోలకి తెలియజేయడం జరిగింది. నీటి సమస్య లు రోడ్డు సమస్య ఉన్నట్లయితే వెంటనే వాటికి పరిష్కారం చేయాలని విఆర్ఓలకి తాసిల్దార్ తెలియజేయడం జరిగింది. భారీ వర్షాల కారణంగా ముప్పు ప్రాంతాల వారిని సురక్ష ప్రాంతాలకు తరలించే విధానంగా చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు తెలియజేశారు. అల్పపీడనం ఎక్కువ ఉధృత అవుతుందని ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ప్రతి గ్రామంలో ఈ విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని జయ జయ రావు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, వీఆర్వోలు పాల్గొనడం జరిగింది.

అమరణ నిరాహార దీక్ష తాత్కాలిక విరమణ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతి స్విమ్స్ లోని నెఫ్రో ప్లస్ లో డయాలసిస్ పేషంట్ ల సమస్యలను పరిష్కారాన్ని కోరుతూ డయాలసిస్ అసోసియేషన్ నాయకులు ముని కుమార్ రాజ సోమవారం చేపట్టిన అమరహార నిరహారదీక్ష తాత్కాలికంగా వాయిదా వేశారు. స్థానిక స్విమ్స్ ఆస్పత్రిలో నీ నెఫ్రో ప్లస్ అధ్వర్యంలో ఉన్న డయాలసిస్ విభాగం ఎదురుగా మిని కుమార్ రాజు డయాలసిస్ రోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఆమరణ నిరహా రా దీక్ష కు కూర్చున్నారు.ఆయనకు పలువురు డయాలసిస్ రోగులు మధతు తెలిపారు. విశయం తెలుసుకున్నా స్విమ్స్ మెడికల్ సూపరెంట్ డాక్టర్ రామ్ ప్రెస్స్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి సీనియర్ పాత్రికేయులు అక్కడికి చేరుకొని ముని కుమార్ రాజ కు నచ్చచ్చరు. నెఫ్రో ప్లస్ వారితో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని డాక్టర్ రామ్ హామీ ఇచ్చారు.దీంతో దీక్షను తాత్కాలికంగా విరమిస్తున్నామని పరిష్కారం కాకపోతే దీక్షని ప్రారంభిస్తానని ముని కుమార్ రాజు తెలిపారు

లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక వనభోజనం

విశాలాంధ్ర-కోట: కోట మండలం కుక్కపాడు పంచాయతీ సూరిశెట్టిపాలెం గ్రామంలో గల శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ లింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగాఅర్చకులు స్వామివారికి ఉదయం 7:30 నిమిషాలకు ఏకదశ రుద్రాభిషేకం,12:30 కు గోపూజ మధ్యాహ్నం ఒంటి గంటకి పాలకమండలి సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు దీపాలంకరణ జ్వాలాతోరణం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పాలకమండలి సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సాయినగర్ 19వార్డు కౌన్సిలర్ జనార్ధన్, ఫైయాజ్ బాయ్, మున్సిపల్ ఆప్షన్ మెంబెర్ షాహిన్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య , మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి పర్యటించారు. ప్రతి సచివాలయాలకు రూ.20 లక్షలు చొప్పున మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సీఎం జగనన్న చెప్పిన వెంటనే గడపగడప కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవయ్య ఇప్పటికే 70% సచివాలయాలలో గడప గడకూ వెళ్లి లబ్దిపొందిన వారికీ లబ్ధిని ప్రజలకు వివరిస్తూ.. స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకోవడం.. సమస్యల పరిష్కారానికి స్థానిక అధికారుల ద్వారా ప్రతిపాదన సిద్ధం చేసి జిల్లా యంత్రాగానికి పంపి నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అందువల్లే గడపగడప కార్యక్రమం ద్వారా సూళ్లూరుపేట నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరైనట్లు ఫయాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో తడ కొలవి రఘు రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కళత్తూరు శేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగశెట్టి నరేంద్ర అధికారులు,కౌన్సిలర్స్,మున్సిపల్ ఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో పుట్టడం అదృష్టం: సర్వజ్ఞ

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి కి చెందిన 31వ తరం రాజా గారు అయినా వి.వి ఆర్కే యాచేంద్ర 98 వ జన్మదిన వేడుకలను ఆయన మనుమడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సర్వజ్ఞ కుమార్ యా చంద్ర ఘనంగా నిర్వహించారు కైవల్యానది తీరాన ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి కి ఒక చరిత్ర ఉన్నదని వెంకటగిరిలో పుట్టడం అదృష్టంగా పట్టణ వాసులందరూ భావించాలని తెలిపారు సుమారు వంద సంవత్సరాల క్రితమే ఈ పట్టణంలో హాస్పిటల్, విద్యాలయాలు ఉండేవని మా పూర్వీకులు పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని రాజకీయాల్లో ఉండి సేవ చేయాలనే ఉద్దేశంతోనే తమ తాతగారు ఎమ్మెల్యేగా సేవ చేశారని మంచి నడవడిక సత్ప్రవర్తన నేర్పించారని గొప్పలకు పోకుండా నిరాడంబరంగా జీవించాలని కోరేవారిని ఎదుటివారిని కించపరుస్తూ మాట్లాడడం గాని బాధించడం కానీ ఆయనకు నచ్చేవి కావని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి వైసీపీ నాయకులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: భారతదేశపు మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించారు, ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన వకృత్వపు పోటీలు విద్యార్థులకు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎల్ విజయకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నెహ్రూ ఆదర్శ భావాల గూర్చి నేటి పిల్లలు అలవర్చుకోవలసిన క్రమశిక్షణ, ఆంధ్రాలో నియమ నిబంధన అలవర్చుకున్న విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి వెళ్తారని హితబోధ చేశారు,పిల్లల దశలో ఆటపాటలతో పాటు, విజ్ఞాన విరులు వికసించే బాల్యదశ తిరిగి రానిదన్నారు, కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కే, రమణయ్య భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి నెహ్రూ పుట్టిన రోజు పురస్కరించుకుని జరుపుకునే బాలల దినోత్సవం జరుపుకున్నారు, మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ సింగమాల రామయ్య నెహ్రూ చిత్ర పటానికిఅంజలి ఘటించారు.

మంచినీళ్లకుంట శివయ్యకు బియ్యపు పిండితో అలంకరణ

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: కార్తిక సోమవారం సందర్భంగా స్థానిక నరసింహ తీర్థం రోడ్డులోని మంచి నీళ్ల గుంట శ్రీ అన్నపూర్ణ కాశీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర శివాలయ నందు సంధ్యా సమయంలో శివయ్యకు బియ్యపు పిండితో విశేష అలంకరణ చేయడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకులు సూర్యనారాయణ శర్మ తెలిపారు. ఉదయం నాలుగు గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా విశేష పూజలు, అలంకరణ కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తరించారు. అదేవిధంగా 4వ కార్తీక సోమవారమైన 21వ తేదీన లక్ష బిల్వార్చన జరుగునని సూర్యనారాయణ శర్మ, మణి స్వామి తెలియజేశారు.

అవోపా నూతన మహిళా విభాగం ఎన్నిక

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి అవోపా కార్యాలయం నందు అవపా సంస్థకు అనుబంధంగా తిరుపతి అవోపా మహిళా విభాగము 2022 -24 సంవత్సరంగాను ఎన్నుకోవడం జరిగింది ఇందులో చైర్ పర్సన్ గా ఆదర్శత ని కోఆర్డినేటర్స్ గా శైలజ ఉమా కృష్ణవేణి హరిత ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ రాంబాబు మరియు ఏపీ స్టేట్ మహిళా విభాగ్ చైర్ పర్సన్ ఆర్ వై టి నిర్మల మరియు ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మరియు శివకుమార్, జీవన్ కుమార్,రామ శేఖర్, మరియు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు

ఉచిత మధుమేహ వైద్య శిబిరం

విశాలాంధ్ర - గూడూరు : ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని కరణాల వీధి ప్రాంతంలో ఉన్న అనూస్ వైద్యశాలలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించడమే కాకుండా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ అనుదీప్ మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించామన్నారు. తరచూ ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. మధుమేహ వ్యాధి రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు కేవలం మందులకు అలవాటు పడకుండా వ్యాయామం తప్పనిసరిగా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పండిట్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకొని బాలల దినోత్సవమును సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ జండాను ఎగురవేసి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచి పెట్టారు. జిల్లా గ్రంథాలయ సంస్థ గౌరవ ఛైర్ పర్సన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం, శ్రీకాళహస్తి నందు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో గ్రంథాలయాధికారి హరిక్రిష్ణ, పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాఠకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : బాలల దినోత్సవం సందర్భంగా అకాడమీ అఫ్ గాంధియన్ స్టడీస్, రాష్ట్రీయ సేవ సమితి నిర్వహిస్తున్న 1098 చైల్డ్ లైన్ సే దోస్తీ వారోత్సవాల గోడ పత్రికలను జిల్లా యస్.పి పి.పరమేశ్వర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించరు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలల రక్షణ సంరక్షణకై చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమలో అడిషనల్ యస్.పి అడ్మిన్ ఇ.సుప్రజ, అడిషనల్ యస్.పి లా అండ్ ఆర్డర్ కులసేఖర, డి.యస్.పి లు దిశా రామరాజు, ఈస్ట్ మురళీకృష్ణ, తిరుచానూరు సి.ఐ సుబ్ర హ్మణ్యం, చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ జ్యోతి, కొల్లాబ్ కోఆర్డినేటర్ నాగమణి, సభ్యులు జయలక్ష్మి, సబిత, అరుణ, బాలకృష్ణ, రాజేంద్ర పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రిలో వరల్డ్ డయాభేటీస్ డే

విశాలాంధ్ర -తిరుపతి క్రైమ్ : తిరుపతి నగరం, స్థానిక ఆర్. సి. రోడ్ లోని కార్మిక రాజ్య బీమా ఈ. ఎస్. ఐ ఆసుపత్రిలో వరల్డ్ డయాభేటీస్ దినోత్సవం ను పురస్కరించుకొని సోమవారం చక్కెర వ్యాధి పై రోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చక్కెర వ్యాధి రాకుండా ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు వస్తే పాటించాల్సిన ఆహారపు నియమాలు,ప్రతిరోజూ చేయాల్సిన వ్యాయామం, గర్భిణీలు గర్భం ధరించక ముందు నుండి తీసుకోవాల్సిన జాగ్రతలు, పిల్లలకు ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆసుపత్రి స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ సందర్భంగా వివరించారు. ప్రపంచంలో రోజు రోజుకు చక్కెర వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని ప్రతిఒక్కరూ ఈ డయాభేటీస్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. కె. శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. కె. శ్రీధర్ తో పాటు సివిల్ సర్జన్ ఆర్. ఎం. ఓ. డాక్టర్. ఎ.వెంకట సత్య ప్రసాద్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్లు రమేష్ కుమార్, కె.పద్మావతి, సి.శ్రీనివాసులు, కె.రామక్రిష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ సి. అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలాజీ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వైసీపీ నేత వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. బాలాజీ ప్రసాద్ రెడ్డిని అభిమానులు దుశ్శాలువతో సన్మానించారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు మునికృష్ణారెడ్డి, దొరబాబు, జయ, ఎల్లప్ప, దేవేంద్ర, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు మంజూరు చేయండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు సమీపంలో గల చంద్రబాబునాయుడు కాలనీలో ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆ కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. చంద్రబాబునాయుడు కాలనీలో సుమారు రెండు దశాబ్దాలుగా 23 కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. ఇంటి పట్టాలు లేక పోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. తమ పట్టాలు ఇవ్వడంతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయించాలని వారు కోరారు. ఇందుకు తహసీల్దారు సుధీర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.